క్లుప్తంగా

స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ



గుండుగొలనులో శాకాలంకరణలో భక్తులకు దర్శన మిచ్చిన స్వామి, అమ్మవార్ల

భీమడోలు: గుండుగొలనులో వేంచేసియున్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆషాఢమాసంలో భాగంగా మంగళవారం అమ్మవారు శాకాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బర్ల రమణమూర్తి ఆధ్వర్యంలో అమ్మవార్లను విశేష పూజలు నిర్వహించారు. వివిధ రకాల కూరగాయలను భక్తులు స్వామి వారికి కానుకగా సమర్పించారు. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేసారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

గణపవరం: రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ తక్కువ వ్యయంతో అధిక దిగుబడి సాధించాలని తాడేపల్లిగూడెం వ్యవసాయ ఏడీ పి.మురళీకృష్ణ సూచించారు. మంగళవారం గణపవరం మండలం అప్పనపేటలో సర్పంచ్ నక్కా సూరిబంగారయ్య అధ్యక్షతన పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన రైతులకు సార్వా సాగుపై పలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల ఏవో యర్రంశెట్టి ప్రసాద్, ఉపసర్పంచ్ నూకారపు సుధాకరరావు, వీపీఏలు, రైతులు పాల్గొన్నారు.

కోళ్ల వ్యర్థాలను వ్యాన్‌లో తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

భీమడోలు: కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న ఓ మినీ వ్యాన్, ఇద్దరు వ్యక్తులను మంగళవారం భీమడోలు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మినీ వ్యాన్‌లో డ్రమ్ముల్లో తరలిస్తున్న 1,500 కేజీల కోళ్ల వ్యర్థాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే... పెదపాడు మండలం గుడిపాడుకు చెందిన జయమంగళ అనంద్‌కుమార్ ఖమ్మంలోని వివిధ చికెన్ దుకాణాల వద్ద నుంచి సుమారు 1,500 కేజీల కోడి వ్యర్థాలను సేకరించి వాటిని డ్రమ్ముల్లో ఉంచి మినీ వ్యాన్‌లో తరలిస్తున్నాడు. వాటిని కురెళ్లగూడెం పరిసర ప్రాంతాల్లో సాగు చేస్తున్న ఆక్వా చెరువులకు మేత నిమిత్తం తరలిస్తుండగా భీమడోలు హెచ్‌సీ శ్రీనివాసరావు భీమడోలు రైల్వే గేటు వద్ద తనిఖీల్లో పట్టుకున్నారు. మినీ వ్యాన్ డ్రైవర్‌తో పాటు యాజమానిలిద్దరిని అరెస్ట్ చేసారు. మినీ వ్యాన్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చావా సురేష్‌కుమార్ తెలిపారు.

పేదల అభ్యున్నతే లక్ష్యం

భీమడోలు: పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పరిపాలన అందిస్తోందని భీమడోలు ఎంపీపీ కనమాల రామయ్య అన్నారు. గుండుగొలను పంచాయతీ శివారు భోగాపురం వద్ద మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ కనమాల రామయ్య మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పరిపాలనను అందిస్తున్నారన్నారు. పథకాలను ప్రజల చెంతకు తీసుకెళుతున్న వలంటీర్లపై పవన్ కల్యాణ్ విషం కక్కుతున్నాడని అన్నారు. అనంతరం 253 మంది ఉచితంగా ధ్రువీకరణ పత్రాలను అందించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ, మండల ప్రత్యేకాధికారి పి.విజయరాజు, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఎంపీడీవో సీహెచ్ పద్మావతి, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, ఎంపీటీసీ నత్తా నాగిని, నాయకులు వగ్వాల అచ్యుతరామారావు, నల్ల శ్రీనివాసరావు, పందుల మణెమ్మ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

కాలువ గట్ల ఆక్రమణలపై చర్చ

ఉంగుటూరు: కాలువగట్లపై ఆక్రమణలు తొలగించేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. దీనిపై సంబంధిత శాఖల అధికార్లకు ఆర్డీవో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఆదేశాలిచ్చారు. మంగళవారం ఉంగుటూరు తహసీల్దారు కార్యాలయంలో అధికారులతో ఆయన ఏలూరు నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఆదేశాలిచ్చారు. గట్లపై పెరిగిపోయిన అక్రమణలపై లోకాయుక్తలో కేసు నమోదైంది. గతంలో ఆక్రమణదార్లకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ సమావేశంలో సీఐ సురేష్, ఇరిగేషన్ డీఈ సత్యనారాయణరెడ్డి, తహసీల్దారు వెంకటరమణ, ఎస్సై స్వామి, ఏఈ శ్రీరామ్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఆంజనేయులు పాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలపై వలంటీర్ల ఆగ్రహం

- పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మలు దహనం
- ర్యాలీలు, మానవహారంగా ఏర్పడి నిరసన



పెదవేగి: దిబ్బగూడెం-లక్ష్మీపురం ప్రధాన కూడలిలో జనసేన అధ్యక్షుడు పవన్ ఫొటోలు, పోస్టర్లను దహనం చేస్తున్న వలంటీర్లు



పెదపాడు: అప్పనవీడు సెంటర్లో మానవహారం నిర్వహిస్తున్న వలంటీర్లు

పెదవేగి : ఆంధ్రప్రదేశ్‌లో సచివాలయ వలంటీర్లు ఆడపిల్లలను అక్రమ రవాణా చేస్తున్నారంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై అన్ని వర్గాల ప్రజల నుంచి నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. పవన్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకుని వలంటీర్లకు క్షమాపణలు చెప్పాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. పవన్ వ్యాఖ్యలు అత్యంత బాధాకరం, హేయనీయమని లక్ష్మీపురం ఎంపీటీసీ మేక గంగాధరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పెదవేగి మండలం లక్ష్మీపురం-దిబ్బగూడెంలో పవన్ వ్యాఖ్యలపై నిరసన జ్వాలలు భగ్గుమన్నాయి. దిబ్బగూడెం లక్ష్మీపురంలో వలంటీర్లు ఆగ్రహంతో ఊగిపోతూ పవన్‌కల్యాణ్ ఫొటోలు, పోస్టర్లను దహనం చేశారు. పవన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వలంటీర్లు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో వలంటీర్‌లు, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలపై నిరసన

పెదపాడు: పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పెదపాడు మండలంలోని అప్పనవీడు, ఏపూరు, బాపులపాడు ప్రాంతాలకు చెందిన వలంటీర్లు నిరసన వ్యక్తం చేశారు. పెదపాడు మండలంలోని అప్పనవీడు సెంటర్‌లోని నాలుగు రహదారుల వెంబడి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేసారు. అప్పనవీడు, ఏపూరు, బాపులపాడు గ్రామాలకు చెందిన వలంటీర్లు పాల్గొన్నారు.

దిగజారు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ పవన్

భీమడోలు: సేవే లక్ష్యంగా పని చేస్తున్న వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌పై మంగళవారం వలంటీర్లు భగ్గుమన్నారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన వలంటీర్లు జాతీయ రహదారి భీమడోలు జంక్షన్‌కు చేరుకుని నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసారు. వారికి వైసీపీ నాయకులు మద్దతు తెలిపారు. పవన్ కల్యాణ్ ఫ్లెక్సీని బ్లేడ్ కోసి దహనం చేసారు. దిగజారు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ పవన్ అని దుమ్మెత్తి పోసారు. తొలుత వారంతా జాతీయ రహదారిపై మానవహారం చేసారు. తొలుత వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఎం.జాన్సన్; జిల్లా చైతన్య యువజన సంఘ అధ్యక్షుడు పాము మాన్‌సింగ్, మాజీ ఉపసర్పంచ్ అంబటి నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ పవన్‌కు తగిన బుద్ధి చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ హసేనా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, సొసైటీ డైరెక్టర్లు సవలం నాని, కిలపర్తి భాస్కరరావు, గ్రామ నాయకులు సుతాపల్లి ప్రసాద్, భీమడోలు, పోలసానిపల్లి, అంబర్‌పేట తదితర గ్రామాలకు నుంచి వలంటీర్లు పాల్గొన్నారు.

వలంటీర్లకు క్షమాపణ చెప్పాలి

ఉంగుటూరు: పవన్ వ్యాఖ్యలపై మంగళవారం వలంటీర్లు నిరసన ప్రదర్శన, ఆందోళన నిర్వహించారు. జాతీయరహదారిపై మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. పవన్ చిత్రపటాలను దహనం చేశారు. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు వారికి సంఘీభావం తెలిపారు. వలంటీర్లు వ్యవసాయ కార్యాలయం సమీపంలో సమావేశమై అక్కడి నుంచి ర్యాలీ నిర్వహించారు. జాతీయరహదారిపై మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలంటూ నినాదాలు చేశారు. ఎంపీపీ గంటాశ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మందజయలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ మరడ మంగరావు మాట్లాడుతూ వలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు. వాలంటీర్లు తరపున గెడెసె లక్ష్మీదుర్గ, వైసీపీ సచివాలయాల మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, చేబ్రోలు ఎంపీటీసీలు రాయిలక్ష్మి, మనసాల నాగమణి, వలంటీర్లు పాల్గొన్నారు.

పవన్ క్షమాపణలు చెప్పాలి

నిడమర్రు: ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న గ్రామ వలంటీర్లపై పవన్ కల్యాణ్ చేసిన అనుచిత వాఖ్యలను ఉపసంహరించుకోవాలని నిడమర్రు ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి డిమాండ్ చేశారు. నిడమర్రు మండలం క్రొవ్విడిలో మంగళవారం గ్రామ వలంటీర్లు చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో ఆమె పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు ధనుకొండ బుజ్జి, పార్టీ నాయకులు దాసే జాన్సీ, ఎండీ సలీమ్, ఎస్‌కే ఆలీషా, వి.సామేలు, వాహిద్, పిజేమ్స్ పాల్గొన్నారు.

పోలసానిపల్లిలో వలంటీర్లు నిరసన

భీమడోలు: నిస్వార్థంగా ప్రజా సేవలందిస్తున్న వలంటీర్లపై దుర్మార్గమైన వ్యాఖ్యలు చేసిన పవన్ కల్యాణ్ వైఖరికి తీవ్రంగా ఖండిస్తూ పోలసానిపల్లిలో మంగళవారం వలంటీర్లు పురవీధుల్లో నిరసన ర్యాలీ, ప్రదర్శన చేసారు. గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా ఆధ్వర్యంలో వలంటీర్లు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని వినూత్న నిరసన చేసారు. మాజీ ఉపసర్పంచ్ అంబటి నాగేంద్ర ప్రసాద్, వలంటీర్లు పాల్గొన్నారు.



భీమడోలు: నిరసన తెలుపుతున్న వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు



ఉంగుటూరు: వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకుల నిరసన ర్యాలీ



నిడమర్రు: క్రొవ్విడిలో ఆందోళన చేస్తున్న వలంటీర్లు

శభాష్ వలంటీర్లు



భీమడోలులో సాయిరామ్‌కు రూ.3వేల ఆర్థిక సాయం చేస్తున్న వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు (ఫైల్)

భీమడోలు: భీమడోలులోని వలంటీర్లు, ఏడాది పాటు ఓ యువకునికి ఆర్థిక సాయం చేస్తూ అతనికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటి అందరి మన్ననలు పొందుతున్నారు. భీమడోలు రాజులవీధి ఏరియాలోని వలంటీర్‌గా పనిచేస్తున్న చింతపల్లి వీరబాబు తన తోటి వలంటీర్లతో కలిసి క్లస్టర్ పరిధిలోని చిన్ననాటి నుంచి నరాల వ్యాధితో బాధపడుతూ తల్లిదండ్రులు కోల్పోయిన టి.సాయిరామ్‌కు అండగా నిలిచాడు. ఏడాది పాటు తోటి వలంటీర్ల సాయాన్ని తీసుకుని అతనికి ప్రతి నెల రూ.3వేలు అందించి ఆదుకున్నాడు. నాన్నను కోల్పోయిన సాయిరామ్‌ను తల్లి సాకుతూ ఆసుపత్రుల చుట్టూ తిప్పినా ఎటువంటి ప్రయోజనం లేకపోయింది. కొంత కాలానికి తల్లి కూడా చనిపోయింది. అక్క చదువుకుంటోంది. దీనితో ఆ కుటుంబానికి ఆర్థిక ఆసరా లేకుండా పోయింది. అతనికి సాంకేతిక కారణాల రీత్యా ప్రభుత్వ పింఛన్ అందలేదు. ఆ కుటుంబ పరిస్థితులను చూసిన వలంటీర్ వీరబాబు తోటి వలంటీర్లకు తెలిపాడు. వారంతా స్పందించి తమకు వచ్చే రూ.5వేల వేతనంలోనే కొంత మొత్తాన్ని తీసి సాయిరామ్‌కు ప్రతి నెల రూ.3వేల సొమ్మును ఇంటికి వెళ్లి అందించారు. దీనితో వలంటీర్ల సేవాగుణాన్ని పలువురు అభినందించారు. ఆ తర్వాత సాంకేతిక కారణాలు తొలగడంతో సాయిరామ్‌కు ప్రభుత్వం నుంచి ప్రతి నెల రూ.3వేల పింఛన్ అందుతోంది. తల్లి చనిపోవడంతో రోడ్డున పడిన సాయిరామ్ కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకాన్ని అమలు చేయించి వారికి రూ.2లక్షల నగదు వచ్చేలా వలంటీర్ వీరబాబు చేసారు. దీనితో వలంటీర్ల సేవా దృక్పథాన్ని అందరూ అభినందించారు.

వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు



తల్లాపురంలో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: వలంటీర్లు ఎంతో గొప్పగా సేవలందిస్తుంటే పవన్ కల్యాణ్ వారిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు స్పష్టం చేశారు. మంగళవారం తల్లాపురం, అప్పారావుపేటలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో వాసుబాబు మాట్లాడుతూ ఎన్నో ఆలోచనలు చేసి పాదయాత్రలో గ్రహించిన విషయాలను క్రోడీకరించుకుని వలంటీరు వ్యవస్థను సీఎం జగన్ తీసుకువచ్చారని అన్నారు. వలంటీర్ల కృషి కారణంగా ప్రజలకు మెరుగైన సేవలందుతున్నాయని అన్నారు. ఈ విధానం విజయవంతమవడంతో జీర్ణించుకోలేని చంద్రబాబు, పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా వాసుబాబు స్థానికులకు ప్రభుత్వ పథకాలు వివరించి వారి సమస్యలు తెలుసుకునాన్నారు. తల్లాపురం మాజీ సర్పంచి పైడి ముక్కల రామకృష్ణ, వైసీపీ నాయకుడు గంట నాని, అప్పారావుపేటలో సర్పంచి తానిక్కి ఆంజనేయులు, మాజీ సర్పంచులు మరదాని పెద్దిరాజు, నక్కిరి పెద్దిరాజు, బళ్ల రామారావు, వడలి పెద్దిరాజు, ఎంపీపీ గంట శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, మండల కన్వీనర్ మరడ మంగరావు, బళ్ల త్రిమూర్తులు, వైసిపి పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాలగోపి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన



పెరుగ్గూడెంలో నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, కొఠారు రామచంద్రరావు, సర్పంచ్ యలమర్తి రేవతి

దెందులూరు: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. మంగళవారం పెరుగ్గూడెం పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సర్పంచ్ యలమర్తి రేవతి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమర్తి రామకృష్ణ, సత్తిబాబు, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), ఎంపీటీసీ యలమర్తి బాపూజీల ఆధ్వర్యంలో రూ. 40 లక్షలతో సచివాలయ భవనం ప్రారంభోత్సవం, రూ. 27 లక్షలతో నిర్మించిన డ్రెయిన్, రూ. 8 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం ఎదుట నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. నియోజకవర్గంలో రూ. 2,438 కోట్లతో సీఎం వైఎస్ జగన్ సహాయ సహకారాలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. వలంటీర్లను కించపరిచేలా ఇతర పార్టీల నాయకులు విమర్శించడం సిగ్గు చేటన్నారు. పెరుగ్గూడెంలో రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. 138 మందికి ఇళ్ల స్థలాలు పెరుగ్గూడెంలో ఇచ్చామని తెలిపారు. త్వరలోనే మరో 25 మందికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు మాట్లాడుతూ నవరత్న పథకాలతో పాటు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. నియోజవకర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటామన్నారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గంటా ప్రసాద్‌రావు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. సమావేశంలో కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ట్రస్టుబోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, రైస్‌మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, వైస్ ఎంపీపీలు వేమూరి జితేంద్ర, గొల్ల నాగరాజు, సొసైటీ చైర్మన్లు కొలుసు గణపతిరావు, కొమ్మిన రాము, అన్ని గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అనంతరం సచివాలయానికి స్థలదానం చేసిన యలమర్తి సోమయ్య, సత్తెమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, వీరరాఘవులు, రాంబాబులను సచివాలయ కాంట్రాక్టర్ కామిరెడ్డి బాలును ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

విద్యార్థికి స్వీయ పరిశీలన అవసరం



నారాయణపురం కళాశాలలో మాట్లాడుతున్న విజయకుమార్

ఉంగుటూరు: విద్యార్థి స్వీయ పరిశీలన చేసుకుని తన జీవితాన్ని తాను తీర్చి దిద్దుకోవాలని సైకాలజిస్టు, అసిస్టెంటు ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్. విజయకుమార్ అన్నారు. మంగళవారం నారాయణపురం అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, ఏపీ సెట్ వెల్ సంయుక్త ఆధ్వర్యంలో కెరియర్ గైడెన్స్ అండ్ పర్సనాలిటీ డవలప్‌మెంట్ అంశంపై విజయకుమార్ ప్రసంగించారు. ప్రిన్సిపాల్ టీకే విశ్వేశ్వరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మారుతున్న కాలానికి అనుగుణంగా చదువులోను, వృత్తిలోను మార్పును స్వాగతించి, నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే ప్రసంగాలను వినడం, పుస్తకాలను చదవటం ద్వారా వ్యక్తిత్వం పెంపొందించుకోవచ్చని అన్నారు.

కుటుంబ శ్రేయస్సు కోసమే కుటుంబ నియంత్రణ



పెదవేగి పీహెచ్‌సీలో కుటుంబ నియంత్రణపై ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది, మహిళలు

పెదవేగి : కుటుంబ సంతోషం, శ్రేయస్సు కోసం కుటుంబ నియంత్రణ పాటించాలని పెదవేగి ప్రాథమిక వైద్యశాల డాక్టర్ మాదవి చెప్పారు. మంగళవారం పెదవేగి పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా స్థానిక పీహెచ్‌సీలో స్వాతంత్ర్య అమృత మహోత్సవం సందర్భంగా కుటుంబ సంతోషం, శ్రేయస్సు కోసం కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటిద్దామని ఆరోగ్య సిబ్బంది ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

జనాభా పెరుగుదలతో వనరుల కొరత

ఉంగుటూరు: జనాభా పెరుగుదలతో వనరుల కొరత ఏర్పడుతుందని ఉంగుటూరు మండల విద్యాశాఖాధికారి 2 కె. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కైకరం జిల్లా పరిషత్ హైస్కూల్లో జనాభా దినోత్సవం నిర్వహించారు.

మొక్కలు నాటిన వైద్యాధికారులు

దెందులూరు: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పోతునూరు పీహెచ్‌సీలో సర్పంచ్ బోదుల స్వరూప్ మొక్కలు నాటారు. వైద్యులు ప్రవీణ్‌కుమార్, సీహెచ్‌ఓ కే.అలివేలు, ఎంపీహెచ్‌ఈఓ పీ.శ్రీనిబాబు, కృష్ణమోహన్, హెచ్‌ఈ హరి పాల్గొన్నారు.

జనాభా పెరుగుదల దేశ ప్రగతికి నిరోధకం

భీమడోలు: జనాభా పెరుగుదల దేశ ప్రగతికి అవరోధమంటూ గుండుగొలను, పూళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు కె.శ్రీలక్ష్మి, బి.లీలా ప్రసాద్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం గుండుగొలను, పూళ్ల పీహెచ్‌సీల పరిధిలో అవగాహన ర్యాలీ, ప్రదర్శన చేసారు.

జగనన్న సురక్షతో ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు



గణపవరంలో ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి



మహిళకు కులధ్రువీకరణ పత్రం అందిస్తున్న జెడ్పీటీసీ కోడే కాశీ

గణపవరం: ప్రజలకు అవసరమైన అన్నిరకాల సేవలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పశ్చిమగోదావరి కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. మంగళవారం గణపవరం సచివాలయం-4 వద్ద సర్పంచ్ మూర అలంకారం అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో దాసిరాజు మాట్లాడుతూ ఆధార్ సర్వీసులను ఇంకా పెంచాలని సూచించారు. జిల్లాలో అత్యధికంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎక్కువ సేవలందించినందుకు గణపవరం -4 సచివాలయ సిబ్బంది, వలంటీర్లను కలెక్టరు, ఆర్డీవోలు అభినందించి, బహుమతులు అందజేశారు. మండల ప్రత్యేక అధికారి తహసీల్దార్ పమ్మి లక్ష్మి, ఎంపీడీవో జ్యోతిర్మయి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, నాయకులు పుప్పాల చినబాబు, నడింపల్లి సోమరాజు, సరిపల్లె చిన్నా, కొండేటి వెంకటరత్నం, సొసైటీ అధ్యక్షుడు కొనిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

నిడమర్రు మండలంలో..

నిడమర్రు: జగనన్న సురక్షతో ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ అయ్యాయని నిడమర్రు జెడ్పీటీసీ సభ్యుడు కోడే కాశీ అన్నారు. మంగళవారం నిడమర్రు గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన పలురకాల సర్టిఫికెట్లను దరఖాస్తుదారులకు అందజేశారు. మండల ప్రత్యేక అధికారి వై.రామకృష్ణ, ఎంపీడీవో విజయకుమారి, తహసీల్దార్ సాయిరాజు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పోలిశెట్టి రమేష్, ఎంపీటీసీ సభ్యుడు దూసనపూడి సత్యనారాయణ, పార్టీ గ్రామ అధ్యక్షుడు గుడిసే జాన్‌బాబు పాల్గొన్నారు.

ఉచిత సేవలు

పెదవేగి : నడిపల్లిలో జగనన్న సురక్ష సర్వే మంగళవారం నిర్వహించారు. నడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉక్కుర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. సచివాలయ కన్వీనర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉక్కుర్తి నాగేశ్వరావు, గృహసారథులు, గొట్టేటి స్టాలిన్, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు మద్దాల వాసుదేవరావు, వెంట్రపాటి మహేష్, యాకోబు వాలంటర్ వెంట్రపాటి విజయపాలు గ్రామ వైఎస్సార్ సీపీ, సచివాలయ కన్వీనర్లు గృహసారథులు, పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు అందజేత

పెదపాడు: ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను జగనన్న సురక్ష శిబిరంలోనే అందించాలని జిల్లా పంచాయతీ అధికారి, డీపీఓ తూతిక శ్రీనివాసవిశ్వనాథ్ తెలిపారు. కొక్కిరరపాడులో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు అవసరమైన ధ్రువపత్రాలను పంపిణీ చేసారు. అనంతరం మొక్కలను నాటారు.